ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH.
Regd. No. H/SD-6

Grams: "BHOOMI"
Phones: Editorial—72127,
Offices: Three Lines—72126

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం •

సంపుటి : 15 సంచిక 202 • సికిందరాబాద్ 24—4—1975 గురువారం • 6 పేజీలు : 25 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

బ్యాజువల్	249 చెం. మీ. వరకు చెం. మీ. కి	4.40
కంట్రాక్టు	260 చెం. మీ. 12 నెలలకు	3.30
కంపెనీ వెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అర్థభోగ్యపత్రాలు చెం. మీ.		4.40
క్లాసిఫైడ్ బ్యాజువల్		33.00
కంట్రాక్టు 120 క్లాసిఫైడ్ 12 నెలలు		27.60

(సరకార్థ 20% అదనం)
వివరాలకు అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్ర భూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
ఒక నెలకు	7.50	8.10	8.70
మూడు నెలలకు	22.50	24.30	26.10
అర్ధ సంవత్సరానికి	45.00	48.60	52.20
సంవత్సరానికి	90.00	97.20	104.40

వివరాలకు... సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" 88, సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్-3 (ఆం.ప్ర.)

113408

సిక్కిమ్‌కు రాష్ట్రప్రతిపత్తి కల్పించే రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం

ప్రభుత్వ చర్యకు మార్క్సిస్టులు మినహా అన్నిపక్షాల సమర్థన

ప్రధానితో చోగ్యాల్ సమావేశం

ఇప్పట్లో అసాధ్యం

శంకరా, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

భోగ్యాల్‌తో ప్రధాని ఇందిరా సమావేశం ఇప్పట్లో సాధ్యపడే అవకాశంలేదని సిక్కిమ్ ప్రధాన్ పరిపాలనాధికారి శ్రీ బి.బి.లాల్ నేడిక్కడ అన్నారు.

ప్రధానితో సమావేశాన్ని కొంతకాలంగా భోగ్యాల్ అభ్యర్థిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

సిక్కిమ్‌లో అనావృష్టి పీడితుల సహాయక చర్యలగురించి ఢిల్లీలో చర్చలు జరిపి గాంగ్‌టక్ తిరిగి వెడుతూ ఇంటర్ విమానాశ్రయంలో ఆయన పైవిధంగా అన్నారు.

సిక్కిమ్‌లో తిరిగి జనాభాక్య సేకరణ జరగాలని భోగ్యాల్ రెండవ కోడుకు బిడిప్ విదేశాంగ మంత్రితో అన్నట్టుగా వచ్చిన వార్తపై వ్యాఖ్యానిస్తూ సిక్కిమ్ అసెంబ్లీ నిర్ణయానుసారమే తదనుసారి రిఫరెండం జరిగినదని ఆయన అన్నారు

న్యూఢిల్లీ, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

సిక్కిమ్‌ను ఇండియన్ యూనియన్‌లో ఒక రాష్ట్రంగా రూపొందించే రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ నేడు హర్షధ్వానాలతో ఆమోదించింది

బిల్లుకు అనుకూలంగా 299 మంది వోటు చేయగా 11 మంది వ్యతిరేకంగా వోటు చేశారు

భోగ్యాల్ రాజరికపాలనా రద్దుతో మారిన రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ తరువాత ప్రదేశ్‌లో సరిసమానం. హిమాచల్ రాష్ట్రానికి సిక్కిమ్ అవకాశమున్నదని విదేశాంగ మంత్రి శ్రీ వై.బి.చవాన్ సభలో వివరించారు

సిక్కిమ్ సంపూర్ణ పరివానికి బిల్లు కల్పించే ఈ బిల్లును మార్క్సిస్టుపార్టీ మినహా మిగిలిన అన్నివర్గాల సభ్యులు వార్తించారు ఈ బిల్లు రాజ్యాంగానికి 36వ సవరణ అవుతుంది సిక్కిమ్ అసెంబ్లీ తీర్మానాలు, రిఫరెండంద్వారా వ్యక్తమైన ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఈ చర్య గ్రహించడం జరిగింది.

భోగ్యాల్ పదవిని స్వయం రద్దుచేసే బిల్లులో

వాదాన్ మార్క్సిస్టులుతోసహా అందరూ బిల్లుపరిచిన గవర్నర్‌కు ప్రత్యేకాధికారాలను సంక్రమింపజేయడాన్ని తీవ్రంగా సభ్యులు సమర్థించారు

భోగ్యాల్ నుండి ప్రధాని ఇందిరాగాంధీకి జరిపిన లేఖను, లేఖకు వచ్చినవని ప్రజా స్వామ్య శక్తులతో సహకరించి ఎన్నికలు జరగాలని ప్రధాని సలహా ఆయనకు ఇచ్చారని శ్రీ చవాన్ అన్నారు.

లోక్‌సభకు వచ్చేవారి ఎన్నికలకు జరిగే సన్నాహాలు సిక్కిమ్ ప్రజలే తమ ప్రతినిధులను వేరుగా ఎన్నుకోగలరని ఆయన అన్నారు

గవర్నర్‌కు కొన్ని ప్రత్యేకాధికారాలు కలిగించడం గురించి కొందరు సభ్యులు లేవనెత్తిన విమర్శలను ప్రస్తావిస్తూ, భారతీయ రాజ్యాంగ, సిక్కిమ్ నడవడానికి అన్నవాగ్రాన్ అని ఆయన విస్మరించరాదని ఆయన అన్నారు. ప్రత్యేక నిబంధనలున్నంత మాత్రాన సిక్కిమ్ ప్రతిపత్తి తక్కువ అని భావించరాదని ఆయన అన్నారు

అంతకుముందు ఢిల్లీలో విలేకరులతో భోగ్యాల్ రాజరికం రద్దును మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఎ.కె.రాయ్ వార్తించారని కాని "సిక్కిమ్‌ను భారతదేశంలో కలిపివేసుకోవడాన్ని" ఆయన విమర్శించారు.

అగ్రరాజ్యాల పోటీని తగ్గించడానికి కృషి

ఇండియా, ఇండోనేషియాలు కలిసి పూనుకోవాలని చవాన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

తమ ఉభయదేశాల రక్షణ దృష్ట్యా శీఘ్ర ప్రాధాన్యతకలిగిన పొరుగువారుగా అగ్రరాజ్యాల పోటీని తగ్గించడానికి ఇండియా ఇండోనేషియాలు ప్రయత్నించాలని భారత విదేశాంగ మంత్రి శ్రీ వై.బి.చవాన్ నేడిక్కడ సూచించారు.

ఉభయ దేశాలూ తాము తీసుకోవలసిన చర్యల గురించిన స్పష్టమైన అవగాహన ఉందనీ సమస్యల్ని పరిష్కరించడానికి చాలా కృషి చేయవలసిఉందని ఆయన అన్నారు.

హిందూ మహాసముద్రం నిండా పొటీతనం పెరగకుండా అరికట్టడం సంబంధించి ఆ ప్రాంతాలు పడుతున్న పోటీపై ఆందోళన కలుగుతోందని సమీపంగా ఏర్పడినాయని శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ చవాన్ వేడిక్కడ జరిగిన అంతర్జాతీయ అధ్యయనకేంద్రం భారతీయ రక్షణ వ్యవహారాల అధ్యయనసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సదస్సు, గోష్ఠిలో ఈ వివరాలు వివరించారు.

జకార్తాలోనుండి వెలువడే ఇండోనేషియా సువారా పత్రిక సలహాదారుగానున్న లెఫ్టినెంట్ జనరల్ అలిమోయర్‌లోగా జనరల్ హోసురాసి మేజర్ జనరల్ అబ్దుర్రహ్మాన్ విద్వాంసుడు భారతదేశం నుండి శ్రీ కె.సుబ్రహ్మణ్యం, డా. కె.ఎల్. మొహమ్మద్ అయూబ్ జవాహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటి అసోసియేట్ ప్రొఫెసరు, మాజీ ఎయిర్ చీఫ్ మార్షల్ శ్రీ పి.సి.లాల్ ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

ఇండో చైనాలో నెలకొనుతున్న పరిణామాలు భారత-ఇండోనేషియాలపై ఎప్పుడు ప్రభావం చూపగలదని అయాన అన్నారు.

హిందూ మహాసముద్ర తీర దేశాల అభివృద్ధిని భారతదేశం అగ్రరాజ్యాలు సాగిస్తున్న పోటీని విదేశాంగ మంత్రి తీవ్రంగా ఖండించారు

1971లోబంగ్లాదేశ్ స్వతంత్ర రాజ్యంగా అవతరించినప్పటినుండి భారత ఉపఖండంలో అలాంటి తీవ్రమైనమార్పులు వచ్చాయని శ్రీ చవాన్ అన్నారు. ప్రస్తుత పరిస్థితి అసిదూరంకూడా కలిగిఉందనీ సమస్యలు రాజకీయాల పరిస్థితినిబట్టి అధ్వాన్నంగా తయారవుతుందని పరిస్థితి అసియా. ఆగ్నేయాసియాపట్ల అగ్రరాజ్యాలు ప్రత్యేక పైచూపు చూపకుండడానికివున్న భారం మైనాయని ఆయన అన్నారు

శ్రీ చవాన్ మాట్లాడుతూ, ఇండోనేషియా, మలేషియా, సింగపూర్ తాయిలాండ్ ఫిలిప్పైన్, మొదలైన ఆగ్నేయాసియా దేశాలతోనే పరిచయాన్ని పెంచడమే భారతదేశం పూర్వంగా కలిగివున్నదని శ్రీ చవాన్ ప్రకటించారు.

ఆర్థిక, సాంకేతిక రంగాలలో అణ

(మిగతా 10 పేజీలో)

సైగాన్‌తో శాంతి చర్చలకు విప్లవ ప్రభుత్వం నిరాకరణ

దక్షిణ వియత్నామ్ నుండి నిష్క్రమణకు విదేశీ దౌత్య కార్యాలయాల సన్నాహాలు

సైగాన్, ఏప్రిల్ 23 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్ రాజధాని పైకి అన్ని దిశల నుండి జాతీయ విమోచనోద్యమ బలాలు దూకుతు ప్రస్తుతం సైగాన్ ప్రభుత్వం శాంతి చర్చలకై చేసిన తాజా ప్రతిపాదనను తాత్కాలికి ఏవిధ ప్రభుత్వం నేడు నిరాకరించింది

సైగాన్‌ను స్వాధీనం చేసుకునేందుకు విమోచనోద్యమ బలాలు యత్నిస్తున్న దృష్ట్యా దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ బలాలు తిరోగమనం చేయడంతో నిమిత్తం తిరిగి రావాలని తాత్కాలిక ప్రభుత్వ పనిచేసే అధికార ప్రకటన పేర్కొంటుంది.

దక్షిణ వియత్నామ్ ప్రభుత్వపరాజయం తర్వాతనే నిరాశాపూరిత తాత్కాలికం వెలకొన్న సైగాన్ నగరంలోని విదేశీ రాయబార కార్యాలయాలు తమ రహస్య పత్రాలను తగలబెట్టడంతో పాటు కొనసాగుతున్నదని రాయిటర్ వార్తాసంస్థ విలేకరి పేర్కొంటున్నారు

అయితే సాయిగాన్‌కు తూర్పువైపున్న బిన్‌టూయి రాష్ట్రం రాజధానిని ప్రభుత్వ బలాలు కోల్పోయాయి.

అత్యవసరాలు ఏర్పడినప్పుడు ఇక్కడ పత్రికా ప్రతినిధి పారిస్‌లో ప్రకటించారు.

మాజీ అధ్యక్షుడు థియు ఇంకా సైగాన్ లోని అధ్యక్ష నివాసం లోపల నిర్బంధంలోనే ఉండుకున్నట్లు అతికారవర్గాలు ప్రకటించాయి.

తొలి అధ్యక్షుడు టాన్‌సాన్ నూంగ్ రోజు అధికార భవనానికి తాడులో పారి వస్తున్నారు

అమెరికనేతరులనూ తరలించడమనే రాకతో దక్షిణవియత్నామ్‌లో సేనలింగా తోక్కాసిన అమెరికా యత్నిస్తున్నదని ఉత్తర వియత్నామ్ ఆరోపణ చేసినదని సమాచార వార్తాసంస్థ పేర్కొన్నది

దక్షిణ వియత్నామ్ పౌరులనుకి యుద్ధ నౌకలను వేలాదిమంది అమెరికన్ నౌకాదళ సేనికులను పంపినందుకుకూడా హనాయి విమర్శించింది

జాతీయ విమోచనోద్యమ బలాల పురోగమనాన్ని అడ్డుకొనడానికై తిరిగి అక్కడుడా జరిపివేసే శాంతి తరహాచర్యలను సైగాన్ ప్రభుత్వం వినియోగిస్తున్నది.

ఈ చర్యలు వాతావరణంలోని పాడాయువును పూరించడానికి 50 కి.మీ. పొడవున్న పరిధిలో సమావేశపరచాలని పాటల్ పరిధిలో సమావేశపరచాలని పాటలు కొల్పోయేటట్లు చేసి బాంబులను సైగాన్ ప్రభుత్వ విమానాలు ప్రయోగించాలి.

పరిస్థితి ఏవిధమైన గాయం లేకుండా, వందలాది వేలాది మృతదేహాలు యుద్ధరంగంలో పడివున్నాయని వారాలు పేర్కొంటున్నారు

అయితే సాయిగాన్‌కు తూర్పువైపున్న బిన్‌టూయి రాష్ట్ర రాజధానిని ప్రభుత్వ బలాలు కోల్పోయాయి.

కాశ్మీర్‌లో 11 మంది సహాయ మంత్రుల నియామకం

జమ్మూ, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

షేక్ అబ్దుల్లా నాయకత్వంలో నిలుగుడ పక్షంతో ఏర్పడిన జమ్మూకాశ్మీర్ మంత్రివర్గంలో 11 మంది సహాయ మంత్రులను తీర్చుకుంటున్నారు.

కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి సోదరి శ్రీమతి జైనాబ్‌బేగం ఖాసిం మంత్రివర్గంలోని రంగిలేసింగ్ లగన్ రజా, కాశ్మీర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మంగళ్ రామ్ మహమ్మద్ అస్లామ్ అతుల్లా షా హమదాని పాకీమ్ పాటిలుల్లా సైదాం గులామ్ జాలికోతక్, జి ఎమ్ షా ఏమ్ కె దక్షిణ సూచన మంత్రులలో ఉన్నారు

వారందరూ రేపు ప్రమాణ స్వీకారం చేస్తారు

విస్తరించిన మంత్రివర్గంలో అరుగురు కాంగ్రెస్ సభ్యులు నలుగురు ప్లెబిసైట్ ఫ్రంట్ సభ్యులుకలిగి ఇండిపెండెంట్ ఉన్నారు.

గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు

అహమదాబాద్, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

ఏప్రిల్ జూన్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రతిపక్షాలు పదార్థం పోరాడుతున్నాయి ప్రధాని శ్రీమతి గాంధీ. ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ మరార్జీదేశాయి ఇతరులు రోజే ఖర్చుకి లేదుకొంటున్నారు.

అసెంబ్లీ రద్దయిన తర్వాత ప్రధాని గుజరాత్‌కు రావడం ఇది మూడవసారి. ప్రధాని శుక్రవారం నాడే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు.

విద్యుచ్ఛక్తి సరఫరాకై ఒరిస్సా అంగీకారం

మంత్రి రాజారాం వెల్లడి

విశాఖపట్నం, ఏ ఏప్రిల్ 23

విద్యుచ్ఛక్తి సుసంపన్నమైన ఒడిశా రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని

సిన్నా నీటిపారుదల పారిశ్రామిక ప్రదర్శన సమావేశోత్సవంలో మాట్లాడుతూ రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం ఈ వివరాలు వెల్లడించారు గత కొద్ది వారాలుగా రామగుండంవిద్యుచ్ఛక్తి కేంద్రం పనిచేయడంలేదని ఆయన చెప్పారు

ఇలాంటి పారిశ్రామిక ప్రదర్శనలు ఏర్పాటుచేయడానికి ఖర్చంతా వాణిజ్యపరమైన కమిటీని నియమించాలని శ్రీ రాజారాం సూచించారు.

ఎగ్జిక్యూటివ్ సొసైటీ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ శ్రీ టి. వి. సింధయ్య, కార్యదర్శి శ్రీ కేశవ, ప్రసాద్, అతిథులు ప్రసంగించారు

సంయుక్త కార్యదర్శి శ్రీ శివన్‌దాస్ సత్యం ధన్యవాదాలు చేశారు

రాష్ట్రపరిధిలో ఎంతమంది ఈ ప్రదర్శనను తిలకించారు. దాదాపు 46 వేల రూపాయల నగదు ఎగ్జిబిషన్ సొసైటీకి ఆదాయం వచ్చినది. సొసైటీ అధ్యక్షులనగల వాతావరణ నిర్మాణానికి ఈ డొమ్మును వెచ్చిస్తారు

రాజ్యాంగం 37వ సవరణ బిలుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

అరుణాచల్ ప్రదేశ్‌కు విధాన సభను, మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి వీలు కల్పించే రాజ్యాంగం 37వ సవరణబిల్లును లోక్‌సభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

సభకు హాజరైన మొత్తం 292 మంది సభ్యులు బిలుకుఅనుకూలంగా వోటుచేశారు.

బొగ్గుగని ప్రమాదంలో ఒకరి మృతి

అనకాపల్లి, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

ఇక్కడి సమీపంలోని దామా బొగ్గుగనిలో నిన్న రాత్రి సంభవించిన ప్రమాదంలో ఒకరు మరణించారు. మరొకరు గాయపడారు. గత మూడు రోజులలో ఇది 3వ ప్రమాదం.

'ఆర్యభట్ట' ఉపగ్రహానికి శ్రీహరికోట నుండి ఆదేశాలు

శ్రీహరికోట, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

భూమి కక్ష్యలో పరిభ్రమిస్తున్న భారతీయ ఉపగ్రహం "ఆర్యభట్ట" నేడు శ్రీహరికోటలోని సమాచార గ్రహణ కేంద్రంనుండి పంపిన ఆదేశాలకు అనుగుణంగా పని చేసింది

ఈ ఉపగ్రహ పరీక్షను విజయవంతంగా ఈ ప్రయోగంలో జరపడానికి ప్రయత్నం

శేష మధ్యాహ్నం 1 గంటకు ఉపగ్రహాలు పాతాళపీడుగా పయనిస్తుండగా ఆదేశాలను పంపించేసారు 61వ పరిధిగల ఉపగ్రహం భూప్రదక్షిణం చేసుండగా ఈ ప్రయోగం జరిపారు

ఉపగ్రహంలోని పరికరాలు, గ్రహణ కేంద్రంలో పరికరాలు పూర్తిగా సవ్యంగా పనిచేసున్నవి.

మార్చిలో జరిగిన ఇంజనీరింగ్ రెండవ సెమిస్టర్ పరీక్షల రద్దు

నాలుగుశాఖల అధిపతులనుకూడా తొలగించినట్లు

ఉస్మానియా పరీక్షా విభాగం ప్రకటనలో వివరణ

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, ఏ ఏప్రిల్ 23

ఉస్మానియా యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, మైనింగ్ ఇంజనీరింగ్ శాఖలలో రెండవ సెమిస్టర్ కోర్సు విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలలో విద్యార్థులందరూ సామూహికంగా కాపీ చేసినట్లు నిరూపణ అయినందున కాపీ ఆరోపణతో ఆ పరీక్షలను యూనివర్సిటి పరీక్షా విభాగం రద్దు చేసినట్లు యూనివర్సిటి పరీక్షా విభాగం నేడు ప్రకటించింది

ఈ కాపీ వివిధంగా ఏర్పడ పేర్కొన్న శాఖల అధిపతులను కూడా ఆ అధిపత్యం నుండి తొలగించి వారి స్థానే శాఖాధికారి అధిపతులను నియమించినట్లు కూడా యూనివర్సిటి పరీక్షా విభాగం అధికారి తెలిపారు

యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాలలోని ఏ శాఖలు శాఖల అధిపతులు వారాన్నవి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ యూనివర్సిటికి పంపిన లేఖలో ఆ పరీక్షలో సామూహికంగా కాపీలు జరిగాయని పరీక్షల సరిగా జరగలేదని అభిప్రాయపడ్డారు వారినిగురించి ఆ శాఖల అధిపతులు పరీక్షల నిర్వహణపరంగా జరిగిన యూనివర్సిటి పరీక్షా విభాగానికి తెలియజేయలేదు ఈ శాఖలకు అధిపతులను ఆ బాధ్యతలనుండి తొలగించి వారి స్థానాలలో అధిపతులను నియమించినట్లు పరీక్షావిభాగం పేర్కొన్నది

ఈ పరీక్షలకు సంబంధించినంతవరకు మైనింగ్ ఇంజనీరింగ్ శాఖ విద్యార్థులపరీక్షా పత్రాలను దిద్ది వలిలాలు ప్రకటించడమే కాక పౌనఃపున్యత్ పరిపక్వత ఇవ్వడం కూడా జరిగింది. కాని పరీక్షలో పూర్తిగా కాపీలు జరిగినట్లు నిరూపణ అయిన కారణంగా ఈ పౌనఃపున్యత పరిపక్వత రద్దుచేసి ఈ శాఖల విద్యార్థులందరూ మరల పరీక్షలకు హాజరుకావలసిన తదేనిత్యాతి మరల ప్రకటించడం జరుగుతుందనిపరీక్షావిభాగం ప్రకటన తెలియజేసింది.

పరీక్షలో పేరెత్తిన కాపీలు జరుగుతూ ఉండడంపై పరీక్షల పవిత్రతనేమో లేక పూర్తి దేశంలోని ఇతర పాంతాలలోనూ విదేశాలలోనూ ఈ కేంద్రీకరించబడుతూ పోతున్నదని, అందుచే గత మార్చిలో జరిగిన పరీక్షలను రద్దుచేసి మరల పరీక్షలు జరపడం అప్పటినిరిగా పరీక్షా ఫీజులు తమవే తిరిగి చెల్లించేసింది

జనపనార పరిశ్రమపై ఉన్నతాధికార కమిటీ నియామకానికి విజ్ఞప్తి

కలకత్తా, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

జనపనార పరిస్థితిపై సమగ్ర పరిశీలన జరపడానికి ఉన్నతాధికార కమిటీని నియమించాలని కేంద్ర పరిశ్రమల శాఖ ఆధికారి తీర్మానాన్ని పశ్చిమ బంగాల్ విధానసభ ఏకగ్రీవంగా నేడు ఆమోదించినది.

ఖమ్మం పుత్రానదికి వరదలు

భద్రాచలం, ఏ ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

ఖమ్మం జిల్లాలో పుత్రానదికి వరదలు రావడంతో 15 గ్రామాలు జలమయమైనవి. పశువులు వల్ల నదికి వరదవచ్చింది.

యాత్రికుల బస్సు చెట్టునకు ఢీకొనగా ఎనిమిదిమందిమృతి

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, ఏ ఏప్రిల్ 23

అమరావతికి సుమారుకి మైలుదూరంలో 26 యాత్రికుల బస్సు చెట్టుకి ఢీకొనగా ఎనిమిదిమంది మరణించారు. మరి 26 మంది తీవ్రగాయపడ్డారు

గాయపడినవారిలో 28 మంది పి గుంటూరు ఆస్పత్రిలో చేర్చారు

యాత్రికుల బస్సు గుంటూరు నుండి అమరావతి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఏడుగురు గాయపడ్డారు. గత మూడు రోజులలో ఇది 3వ ప్రమాదం.

అడ్వాన్స్ బుకింగ్!

పి. వి. యం. సీజర్ సమర్పించు!
మారుతి ప్రొడక్షన్స్ రంగుల సంగీత ప్రణయం!

బాబు (ఈస్మన్ కలర్)

దర్శకత్వం: కె. రామచంద్రరావు బి.ఎ.
నిర్మాత: ఎ. యల్ కుమార్ బి.ఎ.

వేంకటేశ్ — ఎయిర్‌కండిషన్, హైదరాబాద్
మీరా — ఎయిర్ కూల్డ్, హైదరాబాద్
ప్యారడైజ్ — ఎయిర్‌కండిషన్, సికిందరాబాద్

అడ్వాన్స్ బుకింగ్:- అన్ని థియేటర్లలోను రేపటి నుండి

రోజూ ఉ. 11 గంటల నుండి మ. 1 గంటల వరకు, మ. 4 గంటల నుండి రా. 8 గంటల వరకు పెట్టబడుతుంది.

గమనిక: వేంకటేశ్ మరియు ప్యారడైజ్ లలో ప్రతి ఆటకు ఉ. 8-45, 11.45, 2.30, 6.15 మరియు 9.30

సుమన్ ఇక్కడే

భవిష్యత్తులో ఆర్థిక పురోభివృద్ధికి నాంది.

సుమన్ చిట్‌ఫండ్స్

తమ కార్యాలయాన్ని

శ్రీ రామోజీరావు సిహెచ్.
(చైర్మన్, మార్గదర్శి చిట్‌ఫండ్, (ప్రై) లిమిటెడ్.
ప్రెసిడెంట్, ఏ.పి. చిట్ ఫండ్ పార్మన్ అసోసియేషన్)

ప్రారంభిస్తున్నారని తెల్పుటకు
సంతోషిస్తున్నాము.

5-4-82/2, రెండవ అంతస్తు, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్,
ఎస్ టి ఆర్. ఎసెట్ ఎదుట, అబిడ్స్,
హైదరాబాద్-500001.

నేడు ఉదయం 10-00 గంటలు

సుమన్ చిట్‌ఫండ్స్ - మీ ఆర్థికావసరానికి మిత్రుడు.

సుమన్
చిట్‌ఫండ్

పంచాంగం

గురువారం, ఏప్రిల్ 24

శ్రీ సిద్ధి శాంతిప్రదాన శాలివాహన శకవత్సర క్షయ తుక్ష్ణ తియాదశి ఉదయం గం. 7.15 నిం॥ వరకు ఉదయం తరువాత ద్వాదశి తెల్లగం. 4.18 నిం॥ వరకు తర్వాత పూర్ణిమ వాస్త. పాయంత్రం గం 7.25 నిం॥ వరకు ఉత్తర ఫల్గుణి నక్షత్రం సూర్యోదయాత్పూర్వం గం. 5-30 నిం॥ నుండి అదియం గం 6.55 నిం॥ వరకు ఉదయము వర్జ్యము॥ అమృత ఘడియలు॥ ఉత్తర్ గ్రహణము॥ ఇదియము

మధ్యాహ్న సాయంసమయము॥ అతిథి రక్ష, ఉపనయనము॥ గృహ ప్రవేశము॥ భూమి॥ కొనుగోలు॥ విక్రయము॥ ఉపాధ్యాయ పదవులకు॥ ఉపాధ్యాయ పదవులకు॥ ఇదియము

శ్రీ పాలకుర్తి॥ వెండి॥ బంగారము॥ వస్త్రాలు, ఆభరణములు, ఆధారము నుండును. మానవులు మానగింపబడు, ప్రతి, జనపనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

గురువారం, ఏప్రిల్ 24

భగవాన్ మహావీర

ఆధునిక ప్రమాణాల ప్రకారం మనది వెనుకబడిన దేశం:- అనగా పేదదేశం:- నేడు అశేష ప్రజలు గర్భదరిద్రాన్ని అనుభవిస్తున్న మనదేశం చరిత్రలో ఒకనాడు "రత్నగర్భ" అని బిరుదాంతరాలతో పేరుగన్నదే:- అటువంటి బంగారు కాలంలో భారతదేశ సంస్కృతీ నాగరికతలు దశదిశలావ్యాపించాయి:- పాశ్చాత్యదేశాలు ఇంకా ఆటవిక దశలో కొట్టుమిట్టాడుతున్న చారిత్రక విభాతసంధ్యలలో భారత దేశం మహోన్నత నాగరికతా శిఖరాలనందుకొని, ఆధ్యాత్మిక విలువల సాధనలో పొరలు చూసింది:- బౌద్ధమతానికి, జైన మతానికి, వైదికమతానికి భారత దేశం పుట్టినిల్లు:- క్రీస్తుకు పూర్వమే సకల మానవ సౌభ్రాతృత్వాన్ని నిఖిలభూతముల దూకారుణ్య దృష్టినీ ప్రబోధించిన ద్వైవాంశ సంభూతుడు వర్ధమాన మహావీరుడు:- జైనతీర్థంకరులలో కడపటివాడైన మహావీరుడు "జగమందు ఒకచోట, యుగమందు ఒకమాట" అవతారంధాల్చిన మహనీయుడు:- అతడు భారతమునందే జన్మించాడు:- అందువల్ల యుగయుగాల భారతీయులకతడు పెన్నిధి యైనాడు:- అతడు "ప్రతి తటి ద్వల్లీ విభాసలాస్యమ్మాపి, ప్రతి కీటపుజీవోపి పల్కరించిన" ఆదర్శమూర్తి:- శ్రీనాథుని వేరొక వర్ణన ఎరుపుతెచ్చుకు చే "నిర్మల నిజకధానిమిషక్షల్లోలినీ జాతిశాలిల జగత్కుల్మమందు":- భగవాన్ మహావీరుడు క్రీస్తుకు పూర్వం 599లో సిద్ధార్థమహారాజు కుమారుడుగా జన్మించాడు:- రాజదంపతులు తమ కుమారునికి వర్ధమానుడని నామకరణం చేసారు:- రాజప్రాసాదంలో యువరాజుగా జన్మించిన ప్రతికి బాల్యం నుండి మహావీరుడు సకలసుఖభోగాలకు విముఖుడై జీవించాడు:- అతడి లోలోపల, నీలోపల నీలో తృప్తి, ఆధ్యాత్మిక జ్ఞానాలు పెల్లుబికగా, వయస్సు మూడు పదులు నిండకుండానే ప్రపంచాన్ని త్యజించి మోక్షగామియైనాడు:- తనసకలసంపదలనూ అర్థులకు పంచి ఇచ్చి, అడిగిన వారికి లేదనకుండా దానాలుచేసి, దానశూరుడైనాడు:- చివరకు "దేహిన్ లేదోక గవ్వనాకు"అనే స్థితిలో ఒక బీద బ్రాహ్మణుడు ఆయనవద్దకువచ్చి "దేహి" అని అడగగానే వర్ధమానుడు ఆ బ్రాహ్మణుడికి పై ఉత్తరీయం ఇచ్చివేసాడు:- కడకు మిగిలినది అంగవస్త్రం ఒకటి:- అప్పుడు మహావీరుడి త్యాగం ఇంకా ఎంత మనమైనదో పరీక్షించుదామనే కుతూహలంతో ఇంద్రుడు అతడ ఎదుట ఒక బిక్షువురూపంలో ప్రత్యక్షమై, వస్త్రదానం అడిగాడు:- మహావీరుడు చిరునవ్వుతో తన అంగవస్త్రాన్ని రెండు భాగాలుచేసి ఒకటి బిక్షువుకు ఇచ్చివేసాడు:- దాన్ని ఇంద్రుడు ఒక వర్తకుని వద్దకు తీసుకువెళ్ళి విక్రయించయత్నించాడు:- వర్తకుడు ఆ రెండవ ముక్కను కూడా తీసుకువచ్చి తగిన వెలఇస్తానన్నాడు:- బిక్షువు తిరిగి మహావీరుని దగ్గరకువెళ్ళి అతడి మొలనున్న ఆఖరిబట్టను సైతం అర్థించాడు:- మహావీరుడు దాన్నికూడా సంతోషంగా ఇచ్చివేసాడు:- నాటినుండి అతడు "దిగంబరుడు"డైనాడు:- అనగా దిక్కులేఅతనికి అంబరములు:- ఇక్కడ అంబరమనగా బట్ట:- కావున దిగంబరుడు:- ఒకసారి మహావీరుడు పూర్ణసమాధిలో కుండ్యాసం చేసుకుంటూ ఉండగా ఒక వేటగాడు ఆయన పాదాలను రాళ్ళుగా భ్రమించి రెండు పాదాలనుద్యా నిప్పురాజ వేసి అన్నం వండుకున్నాడు:- తాను పాదం కదిపితే వెలగాని అన్నం మట్టిపాలౌతుందని మహావీరుడు పటుపూ రాయ్యేవరకూ స్థాణువుగా నిలిచి ఉన్నాడు:- ఇవన్నీ కథలు:- గాథలు:- ఇలాంటివెన్నో ఉన్నాయి:- వీటిలోసత్యశోధన అనవసరం:- మహావీరుని ఔన్నత్యాన్ని ఆవిష్కరించడానికి ఇవన్నీ సుందర గాథలుగా తోడ్పడతాయి - మహావీరుడు తన నిరంతర సాధన ద్వారా ఆకలిదప్పులనుజయించి, అన్న పానాదులనుపూర్తిగా విసర్జించి మౌనియై, మహావీరుడై చివరకు "జినుడ"డైనాడు:- తన కడపటిసందేశాన్ని జాగ్రూపంలో కాక కరుణాభావ్యవారిరూపంలో ఆవిష్కరించి భరతభూమిని పునీతం చేసాడు:- మహావీరుని సకల మానవకారుణ్యభావ: నిఖిలప్రపంచానికి నేటికీ దృవతారవలెనిలిచి శాంతికాంతి పుంజాలు వెదజల్లుతున్నది:- మానవాళికది జ్ఞానరోచిస్సులను ప్రసాదిస్తున్నది:- ఆయన ప్రబోధాలలో పథమమైనవి, పరిపూర్ణమైన అహింస, విశ్వజనీన ప్రేమ:- అహింసా బోధలోని భాగమే సకలప్రాణికోటి ప్రేమ:- మహావీరుని ప్రబోధాలనుఅనుసరించేవారు, మాంసాహారాన్ని వదలి, శాకాహారులుగా మారిపోయారు:- మహావీరుని బోధనలు అలనాటి శిథిలస్మృతిని సైతం చాలావరకు మార్చాయి:- అందులో మానవత్వాన్ని రంగరించాయి:- అతని ప్రభావ:వల్ల భారతీయ రాజ్యాంగమూ జంతుబలివంటివి అప్పట్లో తుడిచివేయబడ్డాయి:-

"కోర్కె తృష్ణ-అవి రెండూ దుఃఖహేతువులు: భౌతికసంపద మానవ ప్రాణంవల్లె క్షణ భంగురం"!- అని మహావీరుని ప్రబోధాలకు ప్రాతిపదిక:-ఏది అమృతత్వం ఇవ్వదో దానిని త్యజించాలని అతడు బోధించాడు -

యుగయుగాల మానవాళికి వెలుగుబాట చూపించిన మహనీయుడిగురి చి ఒకసారిస్మరించి అతడి ప్రబోధాలను మనసంచేసుకోవడం సర్వకాలాలలోనూ, సర్వావస్థలలోనూ దుఃఖితమానవులకు ఎంతో అవసరం:-తన్నిమి తమే కావచ్చును, భగవాన్ మహావీర 2500వ నిర్వాణోత్సవాలు 1974 నవంబర్ 18నుండి యావద్భారత దేశంలోనూ పెద్ద ఎత్తున జరుగుతున్నాయి:- తదుత్సవ నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా ఒకసంఘాన్ని ఏర్పాటు చేసింది:-ఉత్సవ నిర్వహణకై ఒక లక్షరూపాయలు విరాళం సైతం ఇచ్చింది:-మహావీరుని జీవితాలకు ప్రబోధాలకు సంబంధించిన గ్రంథాల ప్రచురణ, అతడు జితేంద్రియత్వంగా ఒక డాక్యుమెంటరీ చిత్రనిర్మాణం, మహావీర గ్యాలరీ నిర్వహణ, ఇత్యాది కొన్నింటిని సంఘం తలపెట్టినది:- కొన్ని ప్రాంతాలకు మహావీరుని పేరుపెటడం, ప్రాణిహింస నిషిద్ధ సంవత్సరం అమలు జరపడం, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలన్నింటిలోనూ సదస్సులు నిర్వహించడంవంటి సూచనలుకూడా కమిటీవారు చేసారు:- సంకల్పాలు బాగున్నాయి:- అవి ఎంతవరకు సిద్ధిస్తాయో అనేది మాత్రమే అనుమానాస్పదం:- కమిటీ వారందరూ స్వీయప్రచార:కోసం కాక చిత్తశుద్ధితో మహావీరునిపట్ల ప్రేమానురాగాలతో స్వార్థరహితంగా కృషిచేస్తేనాడే కొంతవరకైనా ఫలితాలు వస్తాయి:- లేదా మహావీరుని పేరుచెప్పి కొందరు రాజకీయ నేతలు తమ స్వంత ప్రచారం చేసుకుంటూగా:- అటువంటి దురాశ రానీయకూడదు:- సమాజంలో హృదయపరివర్తన తీసుకురావడానికి ముందుగా పెద్దలు తమలో హృదయ పరివర్తన తెచ్చుకోవాలి:-

మహావీరుని సంస్మరణార్థం రాష్ట్ర ప్రభుత్వం నేడు సెలవు దినంగా ప్రకటించినది:-

బెంగాల్ కాందిశీకుల శిబిరాల నిర్వహణలో నిధుల దుర్వినియోగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ స్వేచ్ఛత సమయంలో పశ్చిమ బెంగాల్‌లో ఏర్పరచిన కాందిశీక శిబిరాల నిర్వహణలో పశ్చాదనం స్టోర్స్ దుర్వినియోగానికి పాల్పడటానికి తగిన కారణాలు ఆధారాలు ఉన్నాయని నేడు లోక్‌సభకు అందచేసిన 149వ నివేదికలో పబ్లిక్ అకౌంట్స్ కమిటి పేర్కొన్నది.

ఈ శిబిరాల నిర్వహణకుగానుస్వచ్ఛంద సంస్థలకు 5 కోట్ల 85 లక్షలు నగదు ఎడు కోట్ల 18 లక్షల ఆహార పదార్థాలను ఇచ్చారని 15 లక్షల మేరకు ఇ.కా తుది లెక్కలను అందచేయవలసి ఉన్నదని కేంద్ర 2 కోట్ల 73 లక్షల మేరకు ఇంటర్నల్ ఆడిట్ వారికి లెక్కలు అందచేసి ఉన్నదని ఆ నివేదికలో పేర్కొన్నారు. 557 లక్షల 82 వేల మేరకు ఇచ్చిన లెక్కలకు సంబంధించి డాక్యుమెంట్లను అందచేయడం కాని మంజూరీ తీసుకున్నట్టు ఆధారాలు చూపడం కాని జరుగలేదని కూడా ఆ నివేదికలో సూచించారు

అనధికార సంస్థలు పెక్కండికి పెద్ద మొత్తాలలో డబ్బు అప్పగించి దాని ఖర్చు లెక్కలు ఇవ్వని సంస్థలపై ఎట్టి చర్యలు తీసుకోనట్టిని కొన్ని సంస్థలు అందచేసిన లెక్కలు సంతృప్తికరంగా లేవని ఈ మొత్తం వసూలుకాన్ని పక్షేర కమిషన్ ద్వారా వర్తూలు చేయించాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటి కోరింది.

నేడు కార్వాన్‌లో హనుమజ్జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 23

కార్వాన్‌లోని శ్రీ కేసరి హనుమద్యువ దేవాలయం ట్రస్టుబోర్డు నేడు ప్రకటనచేసూ హనుమాన్ జయంతి ఉత్సవం ఈ నెల 24 ఉదయం 9 గంటలకు పారంభమై 25 అర్ధరాత్రికి ముగుస్తుందని ట్రస్టీలు ఈ ఉత్సవానికి అధిక సంఖ్యలో హాజరు కావచ్చునని తెలియ జేశారు.

రాష్ట్రంలో 387 వేల భూముల డిక్లరేషన్లు నమోదయినట్టు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23

భూకమతాల గరిష్ఠ పరిమితిచట్టాన్ని అనుసరించి భూములకు సంబంధించిన వివరాలు ప్రకటించవలసిన ఆఖరుతేదీ ఏప్రిల్ 11 నాటికిరాష్ట్రంలో మూడులక్షల 87వేల మంది తమ భూములకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి అందజేశారు

ప్రభుత్వం పై వ్యవధిలోగా రెండు లక్షల 60 వేలమంది తమ భూముల వివరాలను సంబంధించిన పత్రాలు అందచేయగలరని అశించింది

తెలంగాణాలోని కొన్నిజిల్లాలు అయిన నల్లగొండలో ఎక్కువమంది తమ భూములకు సంబంధించిన డిక్లరేషను దాఖలు చేశారు ఈ జిల్లాలోనే సుమారు మొత్తం డిక్లరేషను 47 వేలు తెలంగాణాలోని మరో కొనుకండిన జిల్లా మహబూబ్‌నగర్‌లో 36 వేల మంది డిక్లరేషను దాఖలుచేశారు. ఆంధ్ర ప్రాంతంలోని కోస్తాజిల్లా విశాఖపట్టణంలో తొమ్మిదివేలమంది డిక్లరేషను పెట్టేశారు.

గ్రామపంచాయత్, తాలూకా కేంద్రాలోను టిబ్యూనల్ కార్యాలయంలోను ఈ డిక్లరేషన్ దాఖలు చేయడానికి ప్రజలు పరితపించినా ఏమైనా అక్కడ అధికారులు కొన్నిచోట్ల పనివేళలలో పనిచేసేవారు అల్లోగా తెలుపడానికి ఈ వేలాదిమంది తోటిసుబోధులు పడి ఉన్నారు.

భూకమతాలకు సంబంధించిన పనులను చూడడానికి ప్రభుత్వం రిటయిరయిన వందలమంది డిప్యూటీ తహసీల్దారులను నియమించింది. పదిరెవెన్యూ డివిజన్లకు ఒక్క ట్రిబ్యూనల్‌ను ఏర్పాటుచేశారు. డిప్యూటీ తహసీల్దార్లు డిక్లరేషన్లను పరిశీలించి వాటిపై ఒక రిపోర్టు ఇస్తే ట్రిబ్యూనల్ కుపంపిస్తారు. ఇంతకూ ఈ డిక్లరేషన్లపై పక్షపాతం అక్కడ జరిగిందా లేదా అని పరిశీలించి ట్రిబ్యునల్ తీర్పు ఇస్తారు.

వివిధ జిల్లాలలో ఫైల్ చేసిన డిక్లరేషన్ల వివరాలు: శ్రీకాకుళం జిల్లా 12 వేల తూర్పుగోదావరి జిల్లా 17 వేలు, పశ్చిమ గోదావరిజిల్లా 22వేలు కృష్ణాజిల్లా 21వేల గుంటూరుజిల్లా 21 వేలు ప్రకాశంజిల్లా 1 వేలు కర్నూలు జిల్లా 20 వేలు అనంతపురం జిల్లా 27 వేలు చిత్తూరు జిల్లా 10 వేలు నెల్లూరు జిల్లా 14 వేలు కడపజిల్లా 10 వేలు హైదరాబాద్ జిల్లా 20 వేలు కరీంనగర్ జిల్లా 17 వేలు నిజామాబాద్ జిల్లా పద వేలు అదిలాబాద్ జిల్లా 16 వేలు వరంగల్ జిల్లా 16 వేలు నిజామాబాద్ జిల్లా 10 వేలు ఖమ్మంజిల్లాకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు.

'నెఫ్రా' చతుర్థ సంగీత నృత్య పోటీలు

నెల్లూరు ఏప్రిల్ 23

నెల్లూరు జిల్లా ఆర్టిస్టు అసోసియేషన్ ఆధ్వర్యాన వచ్చే జూన్ 7, 8 తేదీలలో నెల్లూరు టౌన్‌హాల్‌లో అఖిల భారత స్థాయిలో సినిమా సంగీతం ఇతరసంగీతం హిందీ పాటలు కూచిపూడి, భరత నాట్యం రికార్డు డ్యాన్సులలో పోటీలు జరుగుతాయి. న్యాయ నిర్ణేతలుగా ప్రసిద్ధ సినీ సంగీత దర్శకులు సినీ నృత్యదర్శకులు వ్యవహరిస్తారు పోటీలలో పాల్గొనదలచినవారు మే 25న తేదీలలోగా తమ దరఖాస్తులను కార్యదర్శి, నెఫ్రా నాటక కళా పరిషత్ లీలామహల్ సమీపంలో నెల్లూరు-1 అకి చిరునామాకు పంపాల్సి ఉంటుంది.

బెల్లంపల్లిలో 129 పోలీసు భవనాలకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 23 (పి.టి.ఐ)

బెల్లంపల్లిలో సాయుధ పోలీసులకై నిర్మించిన గృహాలకు రాష్ట్ర పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ విన్న పాంతోష్ వంతెన వేశారు.

61 వేల చదరపు అడుగుల స్థలంలో మొత్తం 20 లక్షల వ్యయంతో నిర్మించిన 129 గృహాలలో ఒకటి సర్కిల్ ఇన్స్పెక్టరు, నాలుగు సబ్ ఇన్స్పెక్టర్లు, 24 హెడ్ కాన్‌స్టేబిల్స్, 100 పోలీస్ కాన్‌స్టేబుళ్ళకు నిర్మించారు.

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జె.ఎస్. పాల్దాన్, గృహనిర్మాణ శాఖ శ్రీ టి. ఎస్. రెడ్డి ఈ సభలో పసంగించారు

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎన్. వసీంపాషా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.

సేడియంలో బహిరంగ సభ జరపడానికి అనుమతి నిరాకరణ

జయప్రకాశ్ రాష్ట్రపర్యటనపై ముఖ్యమంత్రి స్పష్టీకరణ

తిరుపతి ఏప్రిల్ 23 (పి.టి.ఐ)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆంధ్రప్రదేశ్ పర్యటన జరపనుననిసందర్భంలో హైదరాబాద్‌లో బహిరంగసభ జరపడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదన్న విషయం నిజంకాదనీ, లాల్‌బహదూర్ స్టేడియంలో బహిరంగసభ జరపడానికి మాత్రమే అనుమతి ఇవ్వకపోయిఉండవచ్చుననీ, శ్రీ జయప్రకాశ్‌కు అనుమతిని ఇచ్చినట్లయితే తర్వాత అందరూ అలా అక్కడ బహిరంగసభ జరపడానికి అనుమతికై కోరడం సహజం కాబట్టి అందుకు అనుమతి ఇచ్చి ఉండకపోయి యుండవచ్చునని ఆయన అన్నారు.

నగరంలో నేడు

ఉత్తర బాలాగూడాలోని సాయిబాబా మందిర్‌లో సాయిరామ్ ఉత్సవం సందర్భంగా ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు భజనలు పూజా కార్యక్రమాలు

మధ్యాహ్నం 1 గంటకు పేదలకు అన్నదానం

రాత్రి 9 గంటలకు బాణగోష్ఠి

ఉత్తర బాలాగూడాలోని రామ మందిరంలో ఉదయం 7 నుండి 12 వరకు జరిగే సహస్రనామ పూజలు, అర్చనలు, సుందరకాండ కార్యక్రమానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ లోకిరెడి అధ్యక్షత వహిస్తారు

రాత్రి 6-30 గంటలకు అఖిలభారత శ్రీ జాన్ సాహెబ్ భాగవతార్ "లవకుశ" హరికథాగానం.

శ్రీరామ భజన సమాజము, ఇస్పాయియా బజారు కృష్ణ విలాస్ వద్ద రాత్రి 8-30 గంటలకు శ్రీరామభజన కళాసమితి వారచే శ్రీ కాళిదాసు "మహాకవి కాళిదాసు" నాటకము ప్రదర్శింపబడును,

ఐ. జి. పి. గా కె. రామచంద్రారెడ్డి నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23

అవినీతి నిరోధకశాఖ డైరెక్టరుగా పని చేస్తున్న శ్రీ కె. రామచంద్రారెడ్డి ఐ. పి. యస్‌ను ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమించారు ఏప్రిల్ 30న ఆయన బాధ్యత పుచ్చుకుంటారు.

ప్రస్తుత ఐ.జి.పి శ్రీ అబ్దుల్ సత్తార్ ఏప్రిల్ 30న రిటైరవుతున్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి 1920 నవంబరు 28న జన్మించారు. 1948 ఏప్రిల్‌లో డిప్యూటీ సూపరింటెండెంటుగా కర్నూలులో చేరారు. ఉమ్మడి మద్రాసులో తిరువెల్వేలి రాంనాడు, చెంగల్పట్టు ఎస్పీగా అర్కాటు, పాత బళ్ళారి జిల్లాలోనూ, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, కృష్ణా, విశాఖ, నిజామాబాదు, హైదరాబాదు నగరంలో పని చేశారు.

శ్రీ రెడ్డికి పోలీసు పతకం ప్రెసిడెంటు పోలీసు పతకం లభించాయి. పూర్వపు మద్రాసు రాష్ట్రంలో బార్ మార్కెడ్ అవినీతిని అణచడానికి ఏర్పరచిన ప్రత్యేక విచారణను కూడా నిర్వహించారు అర్.టి.సి జనరల్ మేనేజరుగా కూడా నియమించారు ఆయన ఆ పదవిని నిర్వర్తిస్తున్నప్పుడు అర్.టి.సి. ఎకాదగా కోటి రూపాయలు లాభం సంపాదించింది.

శ్రీ రెడ్డి లండన్ మిషనరీ స్కూలులోను, (ఆనంతపూర్ జిల్లాగుత్తి) మద్రాసులోలా కాలేజీలోనూ, మద్రాసు హైదరాబాదు లాలేజీలోను చదువుకున్నారు.

రిపబ్లిక్ పార్టీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎన్. ఆనందరావు అవినీతి నిరోధకశాఖ డైరెక్టరుగా ఏప్రిల్ 30న బాధ్యత పుచ్చుకుంటారు.

భారత-బంగ్లాదేశ్ సరిహద్దు సమస్యలపై చర్చల్లో సదవగాహన

ఉభయపక్షాల నాయకుల ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 23 (పి.టి.ఐ)

భారత-బంగ్లాదేశ్ సరిహద్దు సమస్యలపై మూడు రోజులుగా జరిగిన ఇన్నిస్థాయి చర్చలనేడు ఉభయపక్షాలమధ్య సద్భావన అవగాహనతో ముగిసాయి.

చర్చలఅనంతరం భారతీయులందం నాయకుడు, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ కె. ఆర్ కుసుంపి మాట్లాడుతూ ఈ సరిహద్దు సమస్యలు తీవ్రమైనవేనని అన్నారు. బంగ్లాదేశ్ ప్రతినిధిబృందం నాయకుడు శ్రీ వయాజీ మాట్లాడుతూ ఈ సమస్యలు ఉభయులకు సమానంగా ప్రధానమైనవేనని వాటిని పరిష్కరించే అవసరం కూడా ఉభయపక్షాలకూ సంబంధించినదే నని అన్నారు

సరిహద్దులో రాజకీయ కార్యకలాపాలు, చట్టవిరుద్ధమైన చర్యలు, దొంగ బస్సులనిస్సిగ్గా దాదాపు ఏ బస్సూ బస్ స్టేజివద్ద ఆగటం లేదు.

ఇదిలాఉండగా గత అక్టోబరు నుండి పోలీసుజీపులు కూడా ఇక్కడ ఆగక పోవడంతో ప్రయాణీకులు చాలాఇబ్బంది పడాలి వస్తున్నది.

ఆర్.టి.సి. అధికారులు ఈ పరిస్థితిని గమనించి వీలీనగరమునుండి హైదరాబాదుకు ప్రత్యేక బస్సులు నడపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కె నారాయణ
ఎస్ ఎల్. దాస్
శివాజీ యువజన సంఘం
వీలీనగర్

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ఎ. ఐ. సి. సి ప్రతినిధిగా శుక్లా

న్యూఢిల్లీ ఏప్రిల్ 23 (పి.టి.ఐ)

గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న సందర్భంగా ఎ.ఐ.సి.సి ప్రతినిధిగా కేంద్ర పణాళికా శాఖ సహాయమంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లాను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి కె జాఫర్ నియమించినట్టు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటి ప్రతినిధులుగాకూడా అయినప్పుడు నియమించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంగ్లీషు నేర్చుకోవాలని సంస్కృత పండితులకు కె. కె. షా సూచన

తిరుపతి, ఏప్రిల్ 23 (పి.టి.ఐ)

సంస్కృత సాహిత్యంలోని ఆసాధారణమైన జ్ఞాన సంపదను గురించి ఇతర దేశాల వారికి సంయోగనీతిలో తెలియ జెప్పడానికై ఆంగ్లభాష నేర్చుకోవాలని తమిళనాడు గవర్నర్ శ్రీ కె కె షా నిన్న సంస్కృత పండితులకు సూచించారు.

ఇక్కడ కేంద్రీయ విద్యాపీఠం ఏర్పాటు చేసిన ఒక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ షా మాట్లాడుతూ పై సూచన చేశారు.

ఇక్కడ అంతర్జాతీయ యోగ పరిశోధన సంస్థకు నిధులు, రాష్ట్రప్రభుత్వం అనుకూలాలు లభ్యంకాగలవని ఆయన తెలిపారు. ఇక్కడి సంస్కృత పండితులు ఈ భాషలోని గొప్పతనంగురించి విజ్ఞాపన పత్రం గురించి రాష్ట్ర చేతలకు తెలియజెప్పాలని ఆయన కోరారు.

విద్యాపీఠం వాకాటి మరి అధ్యక్షుడు శ్రీ అనంతశయనం అయ్యంగార్, ప్రముఖ సంస్కృత పండితుడు డాక్టర్ రామచంద్రాపని తాను ఆయన ఆవిష్కరించారు.

శ్రీ అనంత శయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు

నగర రవాణా సంస్థల కార్యాలయాలో విదేశీ సరుకుల పట్టివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23

కస్టమ్స్, కేంద్ర ఎక్సైజ్ అధికారులు నేడు పీతి బాలా, బేగంబజార్‌లోని రెండు రవాణా సంస్థల కార్యాలయాలపై దాడి జరిపి 30 వేల రూపాయల విలువైన విదేశీ సిగరెట్లనూ, విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

కస్టమ్స్ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఎన్. వి ఎస్. పసాద్ సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. పకాశరావుల పర్యవేక్షణలో ఈ దాడులు జరిగాయి

ఇంధనవాడకం పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఇంధనవాడకం పెరుగుదల రేటు 1973-74 లో మూడు 2.69 శాతం, 1974-75లో మూడు 3.9 శాతం ఉన్నట్లు ఇంధనం వ్యవహారాల శాఖ ఉపమంత్రి హెచ్ పటేల్ పిట్రోలియం ప్రపోజల్ లోక్‌సభలో శ్రీ అర్జున్ సేఠీ పత్రము లిఖితంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు 1973-74 లో మొత్తం ఇంధనంవాడకంలో ఇళ్ళలోగల వాడకం 9.1 శాతం, వ్యవసాయ రంగంలో వాడకం 12.6 శాతం, రవాణా రంగంలో వాడకం 3.2 శాతం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు 'మన సంఘ' నాటకం ప్రసారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

మహావీరుని 2500 నిర్వాణ వార్షికోత్సవ సందర్భంగా ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుండి ఈనెల 24వ తేదీరాత్రి 9 గంటలకు 30 నిమిషాలకు జాతీయ నాటక కార్యక్రమంలో "మనసంఘ్" హిందీనాటకం ప్రసారం అవుతుంది.

ప్రఖ్యాత రచయిత్రి శ్రీమతి కుంతా జైన్ రచించిన ఈ నాటకానికి శ్రీ వి. పి. దీక్షిత్ "బాలుక్" హిందీఅనువాదం చేశారు.

వివిధ ఆకాశవాణి కేంద్రాలు తమ తమ ప్రాంతీయభాషలలో ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తాయి.

ఈనాంభూములను రైతులకు బదిలీ చేయడంలో సహకారం

రైతుల సభలో రెవిన్యూ మంత్రి సర్వారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

కర్నూలు ఏప్రిల్ 23

భూస్వాములు, ఈనాందారులు జరిపిన కొందరి విధానంలో తప్పిన మార్గాలను సరిగా అవగాహన చేసుకొని ఆయా భూములను రైతులకు బదిలీ చేయడంలో సహకరించాలని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ పి సర్వారెడ్డి ఇక్కడకి 60 కిలోమీటర్లదూరంలోని కరివన గ్రామంలో జరిగిన రైతుల సభకు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ చెప్పారు

చట్టరీత్యా రైతులకు భూములను బదిలీ చేయడంలో సహకరించని పక్షంలో అట్టి భూములు, భూస్వాములు రైతులు ఆ గవర్నమెంటుకి ప్రభుత్వ ఆధీనానికి కూడా గురికావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు

ఇనాం భూములను రైతులు స్వాధీనం చేసుకొనడంలో ఎర్పడుతున్న చిక్కులను తొలగించడానికి రైతులారా పట్టాలు ఈనాంలు మార్చిడి సవరణ చట్టం అమలులోనికి వచ్చిందన ఆయన అన్నారు

భూముల గరిష్ఠ పరిమితి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అమలు జరుపుతుందనీ, చట్టంలోని కొన్ని నిబంధనలు సుప్రీం తప్పించుకొనడానికి భూస్వాములు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం నిరోధించగలుగుతుందనీ ఆయన అన్నారు

అత్యుత్సాహ సమితి అధ్యక్షుడు శ్రీ జి. నాగలక్ష్మారెడ్డి మంత్రికి స్వాగతంచెప్పారు.

విధానసభ సభ్యులు శ్రీ ఎస్ ఏ సుబ్బారెడ్డి ఈ రైతులసభకు పౌరులలోని వంచేశారు ఆయన ప్రసంగిస్తూ భూస్వాములు భూములను తున్నే రైతులు ఈ విషయమై సత్యాగ్రహంచేసినతర్వాతకూడా పట్టాలను పొందలేకపోతున్నారని అన్నారు

విధానసభ మాజీ సభ్యులు శ్రీ టి. కె. ఆర్ శర్మ పసంగిస్తూ దళిత భూస్వాములు అధికారులపై ఒత్తిడితెచ్చి రెవిన్యూ రికార్డులలో కొన్నిభాగాలు అదృశ్యం అయేట్టు చేస్తున్నారనీ, ఈ దృష్ట్యా భూముల గరిష్ఠ పరిమితులచట్టం సరిగా అమలుజరగే అవకాశం ఉంటుందా అనే సందేహం కలుగుతున్నదనీ అన్నారు.

విధానసభ సభ్యులు శ్రీ తుమరి సూర్యారెడ్డి సభలో పసంగిస్తూ ఈనాందారులు ప్రభుత్వంతో సహకరించాలనివిజ్ఞప్తిచేశారు

మంత్రి శ్రీ పి. సర్వారెడ్డి శ్రీశైలంనుండి కరివనగ్రామానికి వచ్చిన సందర్భంగా రైతులు పెద్ద ఊరేగింపుతోపాటు ఆయనకు స్వాగతం చెప్పారు.

ఇక్కడ కొన్ని ప్రాంతాలకు మహావీరుని పేరుపెటడం, ప్రాణిహింస నిషిద్ధ సంవత్సరం అమలు జరపడం, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలన్నింటిలోనూ సదస్సులు నిర్వహించడంవంటి సూచనలుకూడా కమిటీవారు చేసారు:- సంకల్పాలు బాగున్నాయి:- అవి ఎంతవరకు సిద్ధిస్తాయో అనేది మాత్రమే అనుమానాస్పదం:- కమిటి వారందరూ స్వీయప్రచార:కోసం కాక చిత్తశుద్ధితో మహావీరునిపట్ల ప్రేమానురాగాలతో స్వార్థరహితంగా కృషిచేస్తేనాడే కొంతవరకైనా ఫలితాలు వస్తాయి:- లేదా మహావీరుని పేరుచెప్పి కొందరు రాజకీయ నేతలు తమ స్వంత ప్రచారం చేసుకుంటూగా:- అటువంటి దురాశ రానీయకూడదు:- సమాజంలో హృదయపరివర్తన తీసుకురావడానికి ముందుగా పెద్దలు తమలో హృదయ పరివర్తన తెచ్చుకోవాలి:-

మహావీరుని సంస్మరణార్థం రాష్ట్ర ప్రభుత్వం నేడు స

లోక్‌సభకు పొరపాటు సమాధానం ఇచ్చిన స్వరణ్‌సింగ్ విచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

మార్కెటింగ్ సబ్సిడీ లోకి మళ్ళించబడిన అధికగా పన్నుగా వసూలు చేసిన 20 వేల టన్నుల సమాధానమిస్తూ పొరపాటు సమాధానం అందజేసినందుకు రక్షణ మంత్రి స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో విచారం ప్రకటించారు.

అవినీతి దుర్వినియోగ చర్యలకు 12 మంది ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవడమే కాక, ఇద్దరు సీనియర్ అధికారులు సి. దామోదరన్ రక్షణ మంత్రిత్వశాఖకు వివరాలు అందించిన విషయాన్ని గుర్తించి శ్రీ బాబు పట్నాయక్ గారు అధికారులపైనే మీ జడ్జిమెంట్ వివరాలు చెప్పినట్లు ఏప్రిల్ 20వ తేదీన శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు. అయితే శ్రీ బాబు ఆ 12 మంది పేర్లను చదివి వినిపించారు.

సమాధానం రాసేటప్పుడు దామోదరన్ వివరాలను చూడలేదని, తప్పు విచారణలోని వ్యక్తులనేమోనని నలుగురిని అప్పుడు రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ తిన్న వివరించారు. సమాధానాలు రూపొందించేటప్పుడు ఆ వివరాలు దగ్గర లేక పొరపాటువల్ల ఆ పొరపాటు జరిగినదని ఆయన వివరించారు. కోర్టు విచారణకు ఉత్తర్వు చేసినది. చట్టబద్ధంగా ఇతర వివరాలు పెనాల్టీ, మేజర్ దామోదరన్ వివరాలు చట్టబద్ధమైన వివరాలని ఆయన వివరించారు.

తప్పు పొరపాటు దొర్లినందుకు అధికారులు విచారం వ్యక్తం చేయాలని, శ్రీ బాబు అధికారులను పన్నెండు మంది అధికారుల వివరాలను గుర్తించి తరువాత సమాధానం అందజేయగలనని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

రాష్ట్ర ప్రైమరీ ఉపాధ్యాయుల సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 23

రాష్ట్ర ప్రైమరీ ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గ పక్షులుగా క్రింద వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు కె. జనార్దనరావు (అధ్యక్షులు) వారాయణసింగ్, మక్కలి, బి. ఎల్ నారాయణరావు సిద్దిపేట, ఎల్ వెంకటయ్య దుబ్బాక (ఉపాధ్యక్షులు) కె. పద్మనాభయ్య, (పధాన కార్యదర్శి) ఎ వెంకటేశ్వరరావు, నిజామాబాద్, ఎ. నరసింహ ఇబ్రహీంపట్నం, కె. లక్ష్మణాచారి, హైదరాబాద్ కార్యదర్శులు మహమ్మద్ జుల్ఫాముద్దీన్ (అడిషనల్ కార్యదర్శి) బి హనుమంతరావు (అర్థిక కార్యదర్శి)

నిరాయుధీకరణ సభలో చైనా పాల్గొనేట్టు చూడడం అవసరం

సమితి కార్యదర్శి వాల్‌హైమ్‌కు భారత ప్రభుత్వ సూచన

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

నిరాయుధీకరణపై జరిగే ఏ ప్రపంచ మహాసభలోనైనా వాస్తవ, దేశవ్యాప్త సైనిక సామర్థ్యం కల దేశాలు పాల్గొనేట్టు చూడాలని ఐ.రా.సమితి కోరింది.

ప్రపంచ నిరాయుధీకరణ మహాసభ ఆలస్యం లేకుండా సభ్యత్వ దేశాలన్నీ 'మార్చి 81వ తేదీలోగా తమ తమ అభిప్రాయాలు తెలపాలనే జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితి పదవ కార్యదర్శి వాల్‌హైమ్‌కు పంపిన లేఖలో భారత ప్రభుత్వం పేర్కొంది.

అణ్వస్త్రాలతోసహా మారణ హోమానికి ఉపయోగించే అన్ని రకాల ఆయుధాలను నిర్మూలించాలనే అంశం ప్రధానమైన అంశం కనుక అనుకూలంగా స్పందించ వలసిన పాయిన్ట్ పమిళకరించాలనే మూడు రాష్ట్రాల ప్రభుత్వం బలపరిచింది.

ఆ తరువాత ఎన్నికలకు పోయే సంప్రదాయపు సంఘం అనుసరించవలసిన మార్గదర్శక సూత్రాలను మహాసభ దృష్టిలో ఉంచుకోగలదని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

గుజరాత్ ఎన్నికల్లో విజయ సాధనకు సంఘటిత కృషి

ప్రతిపక్ష పార్టీలకు మొరార్జీ దేశాయ్ విజ్ఞప్తి

బొంబాయి, ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

గుజరాత్ ఎన్నికలలో విజయం సాధించడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ సంఘటితంగా కార్యరూపంగా పనిచేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు మొరార్జీదేశాయ్ నేడు విజ్ఞప్తి చేశారు.

అధికార పక్షాన్ని ఓడించడానికి ప్రతిపక్షాలకు ఇది ఒక అపూర్వమైన అవకాశమని తమ వారి కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

గుజరాత్ ఎన్నికల ప్రచారం దేశమంతటి పైనా ఉంటుందని, అందువల్ల 'ఇతర పాముఖ్యంగల ఎన్నికలలో ప్రతిపక్షాలు స్వేచ్ఛగా, ధారాళంగా ఆయన అన్నారు.

గుజరాత్ పక్షంగా ప్రధాని పెద్దపెద్ద వాగ్దానాలు చేస్తారనే విషయం తమకు తెలుసునని అయితే గుజరాత్ ప్రజలు "తగు సమాధానం"తోనే తమ విశ్వాసమని ఆయన చెప్పారు.

ఫిఫ్టీన్ సంస్థలో పని స్తంభన

పూనా, ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మె వలన గా వాల్చిన ఇనిస్టిట్యూట్‌లో పని సంపంచి పోయింది. ఇనిస్టిట్యూట్‌లో పెండుతున్న అదనపు ఎలుకలు 233 గురాలకు అదనపు ఏ శాంతినిచ్చినట్లు ఇనీచార్జి అధికారి డాక్టర్ డి. పి. బురుక్ చెప్పారు.

ఇనిస్టిట్యూట్‌లోని 137 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంవల్ల జంతువులకు మేతవేయడానికి రోజు కూలిపై నియమించినట్లు నియమించారు.

ప్రయోగాలు రక్షించే మందులు తయారు చేయడానికి గురాల నుండి రోజుకు ఆరు లీటర్ల రక్తం తీస్తారు మందులను ఎలుకలపై ప్రయోగించి పరీక్షిస్తారు.

అణుశక్తి సాధన పాటవ పరీక్షకు 32 లక్షల ఖర్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (పి.టి.ఐ.)

రాజస్థాన్‌లోని పోకాన్ వద్ద అణుశక్తి సాధన పాటవ పరీక్ష నిర్వహించడానికి మొత్తం 32 లక్షల రూపాయలు వ్యయమవుతుందని ప్రధాని ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఫీమ్‌పూర్‌లో అగ్నిప్రమాదం: 49 గృహాలు దగ్ధం

అదిలాబాద్, ఏప్రిల్ 23

అదిలాబాద్ జిల్లా ఫీమ్‌పూర్‌లో ఈ నెల 16న సంభవించిన అగ్నిప్రమాదంలో 49 గృహాలు, 20 గొర్రెపాకలు దగ్ధమైనాయి. మొత్తం సుమారు 50 వేల మేరకు ఆస్తి నష్టం సంభవించింది.

ఈ అగ్నిప్రమాదంలో ఒక ఆవు, రెండు దుడ్డెలు మరణించాయి.

సమాచారం అందినవెంటనే అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలను ఆర్పివేశారు.

ఆర్.డి.ఓ. ఆ ప్రాంతాన్ని సందర్శించి అగ్నిబాధితులకు కనీసం కొంతమేరకు నష్టపరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవడమే కాక 9 బస్తాల జొన్నలు, రెండు బస్తాల బియ్యము పంపిణీ చేశారు.

సుబ్బరామప్పకు యు.జి.సి. పురస్కారం

మైసూరు, ఏప్రిల్ 23

విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం మైసూరు విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ తెలుగు ప్రొఫెసర్ శ్రీ కె. సుబ్బరామప్పకు మరి మూడేండ్లవారు ప్రొఫెసర్‌గా నియమించేందుకు 500 రూపాయలు వేతనం పరిశోధనకు సంబంధించిన పరికరాలకు సంబంధించిన ఎయ్యి రూపాయలు అవసరంగానూ ఆయనకు యిచ్చారు.

శ్రీ సుబ్బరామప్ప మైసూరు విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. అర్హులకు తరగతులకు కొన్ని గంటలు ప్రొఫెసర్‌గా పనిచేస్తారు. విద్యార్థులకు పర్యవేక్షకులుగానూ పనిచేస్తారు. దేశీయోద్యమ తెలుగు, కన్నడ భాషలలోని పాఠ్యాంశాలు ఉపాధ్యాయ కావ్యాలను గూర్చి తులనాత్మకంగా పరిశోధనచేసి ఒక గ్రంథం ప్రచురిస్తారు.

బ్యాంకులు నిజాయితీతో సేవచేయాలని జగన్మోహన్ రెడ్డి సలహా

(ఆంధ్రభూమి పత్రికా ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23

బ్యాంకులు నిజాయితీతో ప్రజలకు సేవ చేయాలని, ప్రభుత్వ పథకాలు లక్ష్యాలను సాధించడంలో తోడ్పడాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ శ్రీ పి. జగన్మోహన్ రెడ్డి నిన్న అన్నారు.

ఎమరాల్డ్ హోటల్‌లో జరిగిన బ్యాంకర్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రెడ్డి మీద మీరిన రేటుపై డబ్బు వడ్డీకి తెచ్చేవారి బారినుండి సామాన్యుడిని బ్యాంకులు కాపాడాలని అన్నారు.

అలీపూర్‌లో హత్య

సిద్దిపేట, ఏప్రిల్ 23 (స్వవి)

సిద్దిపేట తాలుకా అలీపూర్ మండలం చిలకలపల్లి గ్రామంలో కుర్మ కులమునకు చెందిన నూనే మల్లయ్య తన యజమాని యగు యల్లారెడ్డి పొలములో పెద్ద కుప్పవద్ద ఆదివారం రాత్రి నిద్రపోతుండగా ఎవరో గుర్తుతెలియని దుండగులు మల్లయ్యపై తలపై పెద్దరాయి వేశారు. అతడు వెంటనే మరణించాడు. పోలీసు వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహాది శుభకార్యములకు
వలసిన సరికొత్త పట్టు చీరలకై
దర్శించండి
జూలూరి వీరేశలింగం
బనారస్ సిల్క్ స్టోర్స్
జూలూరి మెన్షన్ జనరల్ బజార్ సికింద్రాబాద్.
ఫోన్: 76545
"పట్టు చీరలకు పెట్టింది పేరు
జూలూరి వీరేశలింగం బనారస్ సిల్క్ స్టోర్స్"

శాంతి చర్చలకు సైగాన్ సంసిద్ధత

కొత్త ప్రభుత్వం ఉత్తర వియత్నాం ప్రతినిధులను కూడా చేర్చుకోవాలని సంకల్పించినట్లు ప్రకటన

సైగాన్, ఏప్రిల్ 23 (యు.పి.ఐ.)

విప్లవ ప్రభుత్వంతో శాంతి చర్చలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామనీ, వియత్కాంగ్ ప్రతినిధులను తమ ప్రభుత్వంలో చేర్చుకోవాలనే సంకల్పం కూడా ఉన్నదనీ దక్షిణ వియత్నామ్ నేడు ప్రకటించింది.

శాంతి చర్చలు ప్రారంభించడానికి వీలుగా అధ్యక్షుడు థియాన్ హువాంగ్ మొత్తం మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశం కూడా ఉన్నదని రాజకీయ వర్గాలవారు చెప్పారు.

అనేక కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సంస్థలకు చెందిన ప్రతినిధులను కొత్త ప్రభుత్వంలో చేర్చుకోగలరని భావిస్తున్నారు.

దక్షిణ వియత్నామ్ విప్లవ ప్రభుత్వంతో శాంతిచర్చలు జరపడం ఆశయంగా ఏర్పడే ఆ మంత్రివర్గసమూహం మరి 48 గంటలలో ప్రకటించవచ్చని రాజకీయ వర్గాలవారు అన్నారు.

"అధ్యక్షుడు హువాంగ్, అస్వస్థుడుగా ఉన్నారు.

ప్రస్తుత సంక్షోభాన్ని అంతమొందించి శాంతియుత పరిష్కారం కుదుర్చుకోవడానికి వీలుగా ఎట్టి పరతులు లేకుండా వెంటనే చర్చలు ప్రారంభించాలని అధ్యక్షుడు థియాన్ మరి పారిస్ ఒప్పందాన్ని అమలుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదు" అని ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

"అమెరికా, దాని కీలుబొమ్మలు ఏ పథకం వేసినా, సైగాన్ ప్రభుత్వం సంపూర్ణంగా కూలిపోకుండా కాపాడుకోవాలి" అని కూడా ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

వియత్నామ్ జలాల్లో అమెరికన్ నౌకాదళం

హనోయి: దక్షిణ వియత్నామ్ తీర జలాలలో అమెరికా తన నౌకా బలాలను నియోగించినట్లు ఉత్తర వియత్నామ్ విదేశాంగ శాఖ నేడు తూర్పు తెలిపిన ప్రకటనలో తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

అమెరికన్లనూ అమెరికాతో కుమ్మక్కయిన వియత్నామీయులనూ తరలించేందుకు నాలుగు విమాన వాహక నౌకలను, అనేక నౌకా దళాలనూ అమెరికా పంపినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నది.

